క్లుప్తంగా

తైవాన్ స్ప్రేయర్లకు దరఖాస్తు

బల్లికురవ: ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న తైవాన్ స్ప్రేయర్లకు రైతులు ఉద్యానశాఖకు దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖాధికారి బీ. హనుమంతనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్ప్రేయర్ ఖరీదు రూ. 26 వేలు కాగా సబ్సిడీ రూ. 10 వేల వరకు వర్తిస్తుందని, సన్న, చిన్నకారు రైతులంతా అర్హులేనన్నారు. బోర్లకింద నీటి ఆదాకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తున్నామని, కావాల్సిన రైతులు ఆర్బీకేలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

కాపు నేస్తానికి 358 మంది అర్హులు

బల్లికురవ: ప్రభుత్వం కాపులకు చేయూత నిచ్చేందుకు ప్రవేశపెట్టిన వైఎస్సార్ కాపు నేస్తానికి మండలంలోని 20 సచివాలయాల పరిధిలో 358 మందిని అర్హులుగా గుర్తించినట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అర్హులైన కాపు మహిళలకు రూ.10 వేల చొప్పున త్వరలో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో పంపిణీ చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు ఎంపీడీవో వివరించారు.

14న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు

పర్చూరు (చినగంజాం): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో పీ వెంకటరామయ్య మంగళవారం తెలిపారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అండర్ 14/17 విభాగంలో పాఠశాల ఆవరణలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ ఆటల పోటీల్లో అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, ఉన్నత పాఠశాలల బాలబాలికలు పాల్గొంటారన్నారు. పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంటింటికీ ఆరోగ్యం

మేదరమెట్ల: ప్రతి ఇంటికీ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. కొరిశపాడు మండలంలోని 15 గ్రామ పంచాయతీ పరిధిలో ఈనెల 15వ తేదీ నుంచి వలంటీర్‌తోపాటు ఏఎన్ఎం, ఆశ, సీహెచ్‌వో ఇంటింటికీ వెళ్లి ఇంట్లో ఉన్న సభ్యులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అనే సమాచారాన్ని తెలుసుకుంటారని తెలిపారు. ఈనెల 30 నుంచి ప్రతి మండలంలోని 12 విలేజ్ హెల్త్‌క్లినిక్‌ల పరిధిలో అందించే పలు రకాల వైద్యం, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరిస్తారని చెప్పారు. కార్యక్రమాలలో పీహెచ్‌సీల వైద్యులు, మండల అధికారులు, తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు.

చేతివృత్తుల ఐక్యవేదిక కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్లు

చీరాల టౌన్: జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఈపురుపాలేనికి చెందిన శీలం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున నుంచి నియామక పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెంకటేశ్వర్లు తెలిపారు.

మేదరమెట్లలో మన దేశం, మన మట్టి



మేదరమెట్ల: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొరిశపాడు మండలంలో మంగళవారం మనదేశం–మన మట్టి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రారంభించారు. కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు సాతులూరి భావన్నారాయణ పర్యవేక్షణలో మేదరమెట్లలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్. సుబ్రహ్మణ్యం, అద్దంకి రీజనల్ సెల్ కన్వీనర్ దేవరపల్లి సురేష్‌బాబు, మహిళామోర్చా అధ్యక్షురాలు విజయరాణి, మండల కోశాధికారి చైతన్యకృష్ణ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం తప్పనిసరి

బల్లికురవ: వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ జ్వరాలు, వ్యాధులు సోకకుండా నెలరోజులు స్పెషల్ డ్రైవ్‌గా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. మంగళవారం మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు, సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడులో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. సైడు కాలువలో వ్యర్థాలు పడవేయటం వలన మురుగు నీరు ముందుకు కదలక దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. సైడు కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్, సెక్రటరీలకు సూచించారు. ఈ నెల 15 నుంచి ఇంటింటా జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే టీమ్‌కు ప్రజలు సహకరించాలని చెప్పారు. పరిశీలనలో సర్పంచ్‌లు, అంజలి నాగేశ్వరరావు, మహబూబీ, మస్తాన్ సెక్రటరీలు, ఎస్.సాయిబాబు, పీ. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష .. పేదలకు రక్ష

- ఈ నెల 15 నుంచి కార్యక్రమం ప్రారంభం
- ఇంటింటికీ ఆరోగ్య సిబ్బంది
- ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు


వేటపాలెం పీహెచ్‌సీ నూతన భవనం

వేటపాలెం: గతంలో ఏ ప్రభుత్వం వైద్యానికి ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని సైతం ప్రతి ఇంటి గడపకు చేర్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే. విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రూ. కోట్లు ఖర్చు చేసి అత్యాధునిక హంగులతో పీహెచ్‌సీ భవనాలు నిర్మించి వైద్యులను అందుబాటులో ఉంచింది. వైద్యం కోసం రోగులు రావడం కాదు.. రోగుల వద్దకే వెళ్లి వైద్యం అందించేలా.. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఈ నెల 15న నూతనంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీనిలో భాగంగా ఇంటింటా ప్రజల ఆరోగ్యంపై సర్వే చేసి వైద్య సేవలందించేలా కార్యచరణ రూపొందించింది.

వైద్య నిపుణుల పర్యవేక్షణలో..

చీరాల నియోజకవర్గంలో సమృద్ధిగా వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు. మరియమ్మపేట, వైకుంతపురం, పాపరాజుతోట మూడు ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ మూడు హెల్త్ సెంటర్లు కాక చీరాల నియోజకవర్గ మొత్తం మీద చీరాల ప్రాంతీయ ఏరియా వైద్యశాల ప్రజలకు అందుబాటులో ఉంది. మరియమ్మపేట వైకుంటపురం పాపరాజుతోటలోని హెల్త్ సెంటర్లలో ఒక డాక్టర్, ఒక ఫార్మసిస్టు, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఒక లాబ్ టెక్నీషియన్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు క్లీనింగ్ వర్కర్లు ఉన్నారు. ప్రస్తుతం పాపరాజు తోటలో రూ.80 లక్షలతో నూతనంగా వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మిస్తున్నందున పాత ప్రసాద్ థియేటర్ దగ్గర పీహెచ్‌సీని ప్రజలకు అందుబాటులో ఉంచారు. వేటపాలెం, పందిళ్లపల్లి పరిదిలో రెండు పీహెచ్‌సీలు ఉన్నాయి. నూతనంగా నిర్మిస్తున్న వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ పూర్తి అవగానే పాత పీహెచ్‌సీని ఇక్కడికి మార్చుతారు. చీరాల ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 16 మంది వైద్యులు ఉన్నారు. మొత్తం 24 మంది రెగ్యులర్ నర్సులు, ఎన్‌బీఎస్‌యూ కింద ముగ్గురు, ఎన్ఆర్‌హెచ్ఎం కింద నలుగురు పని చేస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న మండలాల వారీగా మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. ప్రతి శిబిరంలో ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉంటారు. వారితో పాటు 104 వాహనంలో విధులు నిర్వహించే డాక్టర్ కూడా సేవలందిస్తారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు ఈ నెల 15 నుంచి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాల్లోని రోగులను పరిశీలించి, వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు. రోగులకు చికిత్స అవసరమైతే వెంటనే ఆస్పత్రులకు పంపిస్తారు. వైద్యాధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పర్యవేక్షణలో ఈవైద్య శిబిరాలు నిర్వహిస్తారు. రోగులు ఈసేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..



వివిధ రకాల రోగులను గుర్తించి మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ నెల 15 నుంచి ఇంటింటికీ వెళ్లి ఏఎన్ఎం, వలంటీర్లు సర్వే నిర్వహిస్తారు. 30 నుంచి ప్రతి మండలంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్‌లో మెగా హెల్త్ క్యాంపు ఉంటుంది. ప్రతి క్యాంపుల్లో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతో పాటు ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు సేవలందిస్తారు. ప్రజలతా సద్వినియోగంచేసుకోవాలి.

శ్యాంసన్, వైద్యాధికారి, వేటపాలెం

ఇవీ లక్ష్యాలు..

- ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేయడం.
- వలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలోని ఇళ్లకు వెళ్లి ఏఎన్ఎం సందర్శన షెడ్యూల్‌ను తెలియజేయాలి.
- ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.
- ఆరోగ్య వివరాలను కేస్ షీట్‌లతో పాటు పరీక్ష ఫలితాలను వైద్యులకు అందుబాటులో ఉంచి తర్వాత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు.
- అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం వైద్య నిపుణులుకు, ఆస్పత్రులకు సిఫార్సు చేయడం.
- దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పిల్లలు, మధుమేహం, గుండె, క్యాన్సర్ వంటి వివిధ రోగాలున్న వారిని గుర్తిస్తారు. ప్రత్యేక లక్ష్యంతో అన్నీ ఇళ్లనూ సర్వే చేస్తారు.

సంక్షేమంలో సరికొత్త అధ్యాయం

- గడప గడపలో నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్


సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమంలో సరికొత్త అధ్యాయానికి నాందిపలికారని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం రాత్రి చీరాల పట్టణంలోని 7వ వార్డులోని శృంగారపేట సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా పనిచేయాలన్నారు. అనంతరం వార్డులోని ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ప్రభుత్వం అన్నీవర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని తగు పరిష్కారం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీకి అండగా నిలిచి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చూసేందుకు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ యాతం జ్యోతిసునీల్, కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాస్, పార్టీ కార్యదర్శి బాబ్జి, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, వార్డు కౌన్సిలర్లు మల్లెల లలిత, మించాల సాంబశివరావు, పి.సుబ్బయ్య, బత్తుల అనిల్, కంపా అరుణ్, గోలి జగదీష్, వార్డు నాయకులు యాతం మేరిబాబు, జోహానమ్మ, సంగీతరావు, సుబ్బారావు, ఇశ్రాయేల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.


అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వెంకటేష్, నాయకులు

బడి ఈడు పిల్లలంతా బడిలోనే


సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి ప్రసాద్

జే.పంగులూరు: బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని ఆ విధంగా ఉపాధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం పంగులూరులోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రాస్ ఎన్‌రోల్ మెంట్ రేషియో కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 6 నుంచి 18 సంవత్సరాల వయసున్న పిల్లలను అందరినీ పాఠశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూటికి నూరు శాతం పాఠశాలలో హాజరు ఉండాలని కోరారు. ఆ వయసు పిల్లలు ఎక్కడ ఉంటున్నారు, ఏ పాఠశాలలో ఉన్నారు. పాఠశాలకు వెళ్తున్నారా లేదా వారి అధార్ నెంబర్లతో సహా సేకరించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు. ఎంపీడీవో రామాంజినేయులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, హెచ్ఎంలు సర్వే సక్రమంగానే చేసి డ్రాపవుట్ లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి–2 జీ వీరాంజినేయులు, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయణం, నిజ శ్రావణ మాసం, ఆరుద్ర నక్షత్రం, ఏకాదశి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

క్రీడాకారులకు గ్రామస్తుల అభినందనలు


పీఈటీని, విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

జే.పంగులూరు: మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. రాష్ట్రస్థాయిలో చదువు పరంగా ఎలాంటి పోటీ పరీక్షలోనైనా చందలూరు విద్యార్థులకు స్థానం ఉండాల్సిందే. ప్రస్తుతం ఇప్పుడు చదువులోనేకాక క్రీడల్లో కూడా ప్రతిభ చాటుతున్నారు. రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో మంచి ప్రతిభను కనపరిచి రెండో స్థానం సాధించి, జాతీయ యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను, పీఈటీ ప్రతిమను హెచ్ఎం గిరిజ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు సన్మానించారు. పోటీలకు ఎంపికైన విద్యార్థి ఎస్ శృతిని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరచాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఏ సుబ్బయ్య, పీ రామలింగస్వామి, బీ వీరనారాయణ, బీ దశరథ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పారిశ్రామికరంగ అవార్డు అందుకున్న మౌలాలి


అవార్డు అందుకుంటున్న మౌలాలి

అద్దంకి: గ్రామీణ పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందిన పట్టణానికి చెందిన సయ్యద్ మౌలాలి సోమవారం నాగార్జున యూనివర్శిటీలో నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవంలో అవార్డును అందుకున్నారు. ఈఅవార్డు ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు మంగళవారం తెలియజేశారు. గ్రామీణ పారిశ్రామిక రంగంలో విశేష కృషి చేసినందుకు మౌలాలికి ఈ అవార్డు దక్కింది.

నెలాఖరు నుంచి జగనన్న సురక్ష

యద్దనపూడి: ప్రతి ఇంటికీ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. ఈనెల 30 నుంచి ప్రతి మండలంలోని విలేజ్ హెల్త్‌క్లినిక్‌ల పరిధిలో అందించే పలు రకాల వైద్యం గురించి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరిస్తారని చెప్పారు.

సచివాలయాలతో సమస్యల పరిష్కారం


లబ్ధి వివరాల బుక్‌లెట్ అందిస్తున్న చైతన్య

- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య


సచివాలయాన్ని ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): గ్రామాల్లోని సచివాలయాలతో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం సంతమాగులూరు మండలంలోని సజ్జాపురం గ్రామంలో గపడ గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకుంటూ ముందుకు సాగారు. దీనిలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని, విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సచివాలయంలోనే ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో మండల కేంద్రానికి వెళ్లి పడిగాపులు కాసినా పనులు అయ్యేవి కావని ప్రజలే చెప్తున్నారన్నారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుతున్నాయన్నారు. అదే విధంగా విలేజ్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటుతో గ్రామంలో ఎవరికి ఏ విధమైన రుగ్మత కలిగినా ప్రాథమిక చికిత్సతోపాటు, ఇంటికే డాక్టర్ వచ్చి వైద్యం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఇన్ని పథకాలు, సౌకర్యాలు ప్రజలకు అందిస్తుంటే టీడీపీ రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లుతోందన్నారు. ఇప్పుడు ఆర్థిక నేరంలో చంద్రబాబు జైలుకెళ్లడంతో టీడీపీ మునిగిపోయో నావగా మారిందన్నారు. రాబోయో ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, వలంటీర్లు, సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం


కొత్తపాలెంలో అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు


నాగులపాలెంలో కషాయాలు తయారు చేస్తున్న సిబ్బంది

చీరాల టౌన్: ప్రస్తుత జీవితంలో ఆహారానికి అత్యంత ప్రాధాన్యత ఉందని.. క్రిమి సంహారక మందులు వాడకుండా పండించిన పంటలకు మంచిగిరాకీ, అధిక ఆదాయం లభిస్తుందని చీరాల డివిజన్ ప్రకృతి వ్యవసాయ ఎంటీ. భారతీ అన్నారు. మంగళవారం మండలంలోని గవినివారి పాలెం పంచాయతీలోని కొత్తపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించడంపై మహిళా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది గ్రామంలోని మహిళా రైతులు పండిస్తున్న ఆకుకూరలు, కూరగాయల పంటలను పరిశీలించి క్రిమిసంహారక మందులు లేకుండా కషాయాలైన జీవామృతం తయారీ వినియోగంపై పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, ఎల్‌టీ నాగేశ్వరరావు, సీఆర్‌పీలు కవిత, స్వరూప, పద్మజ, శ్రీలత, శ్రావణి, మహిళా రైతులు పాల్గొన్నారు.

జీవామృతంతో ఉపయోగాలు..

పర్చూరు (చినగంజాం): రసాయన రహిత ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం ప్రధాన పాత్ర వహిస్తుందని పర్చూరు ప్రకృతి వ్యసాయం యూనిట్ ఇన్‌చార్జ్ లలితమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని నాగులపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో కషాయాల తయారీపై వారు డ్వాక్రా మహిళా రైతులకు అవగాహన కల్పించారు. మొక్క పెరుగుదలకు, పోషణకు, భూమిలోని మొక్కకు మేలు చేసే సూక్ష్మజీవులను ఉత్తేజపరచి వాటి చర్యల ద్వారా మొక్కకు కావాల్సిన పోషకాలు అందిస్తాయని అన్నారు. జీవామృతం తయారీకి 200 లీ నీరు, 10 కేజీల దేశీయ ఆవుపేడ, 10 లీ దేశీయ ఆవు మూత్రం, 2 కేజీల పప్పుల పిండి, 2 కేజీల బెల్లం, గుప్పెడు పుట్టమన్నుతో తయారు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో కషాయాల మోడల్ మేకర్ జీ పద్మజ, ఐసీఆర్‌పీలు బీ సోనియా, వీ సురేష్, రైతులు పాల్గొన్నారు.

పోషకాహారంతో వ్యాధి నిరోధక శక్తి


కోలలపూడిలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది


చినగంజాంలో చిన్నారుల బాగోగుల గురించి ఆరా తీస్తున్న ఎంపీడీఓ

మార్టూరు: నిత్య జీవితంలో మన పరిసరాల్లో దొరికే చిరు ధాన్యాలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, తృణ ధాన్యాలు ఆహారంగా తీసుకోవటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరగటంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ ద్రోణాదుల సెక్టార్ సూపర్ వైజర్ కే పద్మ అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా కోలలపూడి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీ, బాలింతలు, పిల్లల తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు స్వరూపరాణి, జీ శివ, రేష్మ, విజయలక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

చినగంజాం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం తప్పనిసరిగా అందించాలని ఎంపీడీఓ కే స్వరూపరాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ సముదాయంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. సొంత నిధులతో చిన్న కుర్చీలను తెప్పించి కేంద్రానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుబ్బారావు, మహిళా పోలీసు రజని, అంగన్‌వాడీ కార్యకర్త వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.

క్లుప్తంగా

తైవాన్ స్ప్రేయర్లకు దరఖాస్తు

బల్లికురవ: ప్రభుత్వం సబ్సిడీపై అందజేస్తున్న తైవాన్ స్ప్రేయర్లకు రైతులు ఉద్యానశాఖకు దరఖాస్తు చేసుకోవాలని ఆ శాఖాధికారి బీ. హనుమంతనాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్ప్రేయర్ ఖరీదు రూ. 26 వేలు కాగా సబ్సిడీ రూ. 10 వేల వరకు వర్తిస్తుందని, సన్న, చిన్నకారు రైతులంతా అర్హులేనన్నారు. బోర్లకింద నీటి ఆదాకు సబ్సిడీపై డ్రిప్ పరికరాలు అందిస్తున్నామని, కావాల్సిన రైతులు ఆర్‌బీకేలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

కాపు నేస్తానికి 358 మంది అర్హులు

బల్లికురవ: ప్రభుత్వం కాపులకు చేయూత నిచ్చేందుకు ప్రవేశపెట్టిన వైఎస్సార్ కాపు నేస్తానికి మండలంలోని 20 సచివాలయాల పరిధిలో 358 మందిని అర్హులుగా గుర్తించినట్లు ఎంపీడీవో సీహెచ్ కృష్ణ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి అర్హులైన కాపు మహిళలకు రూ.10 వేల చొప్పున త్వరలో తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో పంపిణీ చేసేందుకు సిద్ధం అవుతున్నట్లు ఎంపీడీవో వివరించారు.

14న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆటల పోటీలు

పర్చూరు (చినగంజాం): స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఈనెల 14వ తేదీ నాగులపాలెం ఎస్ఎఫ్ఎస్ హైస్కూల్‌లో బాల బాలికలకు ఆటల పోటీలు నిర్వహించనున్నట్లు ఎంఈవో పీ వెంకటరామయ్య మంగళవారం తెలిపారు. గేమ్స్ అండ్ స్పోర్ట్స్ అండర్ 14/17 విభాగంలో పాఠశాల ఆవరణలో ఉదయం 9.30 గంటలకు ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ ఆటల పోటీల్లో అన్ని యాజమాన్యాల ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్, అన్‌ఎయిడెడ్, ఉన్నత పాఠశాలల బాలబాలికలు పాల్గొంటారన్నారు. పోటీల్లో కబడ్డీ, కోకో, వాలీబాల్, త్రోబాల్, టెన్నికాయిట్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు.

ఇంటింటికీ ఆరోగ్యం

మేదరమెట్ల: ప్రతి ఇంటికీ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో సురేష్ బాబు తెలిపారు. కొరిశపాడు మండలంలోని 15 గ్రామ పంచాయతీ పరిధిలో ఈనెల 15వ తేదీ నుంచి వలంటీర్‌తోపాటు ఏఎన్ఎం, ఆశ, సీహెచ్‌వో ఇంటింటికీ వెళ్లి ఇంట్లో ఉన్న సభ్యులకు ఏమైనా ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అనే సమాచారాన్ని తెలుసుకుంటారని తెలిపారు. ఈనెల 30 నుంచి ప్రతి మండలంలోని 12 విలేజ్ హెల్త్‌క్లినిక్‌ల పరిధిలో అందించే పలు రకాల వైద్యం, వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరిస్తారని చెప్పారు. కార్యక్రమాలలో పీహెచ్‌సీల వైద్యులు, మండల అధికారులు, తహసీల్దార్, పంచాయతీ కార్యదర్శులు పాల్గొంటారని తెలిపారు.

చేతివృత్తుల ఐక్యవేదిక కోఆర్డినేటర్‌గా వెంకటేశ్వర్లు

చీరాల టౌన్: జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ రాష్ట్ర కోఆర్డినేటర్‌గా ఈపురుపాలేనికి చెందిన శీలం వెంకటేశ్వర్లు నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు అవ్వారు మల్లికార్జున నుంచి నియామక పత్రాన్ని మంగళవారం అందుకున్నారు. పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని వెంకటేశ్వర్లు తెలిపారు.

మేదరమెట్లలో మన దేశం, మన మట్టి



మేదరమెట్ల: భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో కొరిశపాడు మండలంలో మంగళవారం మనదేశం–మన మట్టి కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు ప్రారంభించారు. కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు సాతులూరి భావన్నారాయణ పర్యవేక్షణలో మేదరమెట్లలో కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఎంఎల్. సుబ్రహ్మణ్యం, అద్దంకి రీజనల్ సెల్ కన్వీనర్ దేవరపల్లి సురేష్‌బాబు, మహిళామోర్చ అధ్యక్షురాలు విజయరాణి, మండల కోశాధికారి చైతన్యకృష్ణ పాల్గొన్నారు.

గ్రామాల్లో పారిశుద్ధ్యం తప్పనిసరి

బల్లికురవ: వర్షాలు కురుస్తున్నందున గ్రామాల్లో సీజనల్ జ్వరాలు, వ్యాధులు సోకకుండా నెలరోజులు స్పెషల్ డ్రైవ్‌గా పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని ఎంపీడీవో సీహెచ్ కృష్ణ కోరారు. మంగళవారం మండలంలోని ఎస్ఎల్ గుడిపాడు, సంతమాగులూరు మండలంలోని కొమ్మాలపాడులో జరుగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలను ఆయన పరిశీలించారు. సైడు కాలువలో వ్యర్థాలు పడవేయటం వలన మురుగు నీరు ముందుకు కదలక దోమలు వ్యాప్తి చెందుతాయన్నారు. సైడు కాలువలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సర్పంచ్, సెక్రటరీలకు సూచించారు. ఈ నెల 15 నుంచి ఇంటింటా జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష సర్వే టీమ్‌కు ప్రజలు సహకరించాలని చెప్పారు. పరిశీలనలో సర్పంచ్‌లు, అంజలి నాగేశ్వరరావు, మహబూబీ, మస్తాన్ సెక్రటరీలు, ఎస్.సాయిబాబు, పీ. సుబ్బారెడ్డి పాల్గొన్నారు.

జగనన్న సురక్ష .. పేదలకు రక్ష

- ఈ నెల 15 నుంచి కార్యక్రమం ప్రారంభం
- ఇంటింటికీ ఆరోగ్య సిబ్బంది
- ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు



వేటపాలెం పీహెచ్‌సీ నూతన భవనం

వేటపాలెం: గతంలో ఏ ప్రభుత్వం వైద్యానికి ఇంత ప్రాధాన్యత ఇవ్వలేదు. ఎంతో ఖరీదైన వైద్యాన్ని సైతం ప్రతి ఇంటి గడపకు చేర్చిన ఘనత వైఎస్సార్ సీపీ ప్రభుత్వానిదే. విద్యా, వైద్యానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ప్రభుత్వం ప్రజల సంపూర్ణ ఆరోగ్యం కోసం ప్రత్యేక చర్యలు చేపట్టింది. రూ. కోట్లు ఖర్చు చేసి అత్యాధునిక హంగులతో పీహెచ్‌సీ భవనాలు నిర్మించి వైద్యులను అందుబాటులో ఉంచింది. వైద్యం కోసం రోగులు రావడం కాదు.. రోగుల వద్దకే వెళ్లి వైద్యం అందించేలా.. ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని ప్రవేశ పెట్టారు. వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చారు. ఈ నెల 15న నూతనంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. దీనిలో భాగంగా ఇంటింటా ప్రజల ఆరోగ్యంపై సర్వే చేసి వైద్య సేవలందించేలా కార్యచరణ రూపొందించింది.

వైద్య నిపుణుల పర్యవేక్షణలో..

చీరాల నియోజకవర్గంలో సమృద్ధిగా వైద్యులు, వైద్య సిబ్బంది ఉన్నారు. మరియమ్మపేట, వైకుంఠపురం, పాపరాజుతోట మూడు ప్రాంతాల్లో ఉన్నాయి. ఈ మూడు హెల్త్ సెంటర్లు కాక చీరాల నియోజకవర్గ మొత్తం మీద చీరాల ప్రాంతీయ ఏరియా వైద్యశాల ప్రజలకు అందుబాటులో ఉంది. మరియమ్మపేట వైకుంఠపురం పాపరాజుతోటలోని హెల్త్ సెంటర్లలో ఒక డాక్టర్, ఒక ఫార్మసిస్టు, ఇద్దరు స్టాఫ్ నర్సులు, ఒక లాబ్ టెక్నీషియన్, ఒక డేటా ఎంట్రీ ఆపరేటర్, ఇద్దరు క్లీనింగ్ వర్కర్లు ఉన్నారు. ప్రస్తుతం పాపరాజుతోటలో రూ.80 లక్షలతో నూతనంగా వైఎస్సార్ అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మిస్తున్నందున పాత ప్రసాద్ థియేటర్ దగ్గర పీహెచ్‌సీని ప్రజలకు అందుబాటులో ఉంచారు. వేటపాలెం, పందిళ్లపల్లి పరిధిలో రెండు పీహెచ్‌సీలు ఉన్నాయి. నూతనంగా నిర్మిస్తున్న వైఎస్సార్ హెల్త్ క్లినిక్ సెంటర్ పూర్తి అవగానే పాత పీహెచ్‌సీని ఇక్కడికి మార్చుతారు. చీరాల ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రిలో మొత్తం 16 మంది వైద్యులు ఉన్నారు. మొత్తం 24 మంది రెగ్యులర్ నర్సులు, ఎన్‌బీఎస్‌యూ కింద ముగ్గురు, ఎన్ఆర్‌హెచ్ఎం కింద నలుగురు పని చేస్తున్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఈ నెల 30న మండలాల వారీగా మెగా వైద్య శిబిరాలు నిర్వహిస్తారు. ప్రతి శిబిరంలో ఇద్దరు డాక్టర్లు అందుబాటులో ఉంటారు. వారితో పాటు 104 వాహనంలో విధులు నిర్వహించే డాక్టర్ కూడా సేవలందిస్తారు. క్షేత్రస్థాయిలో ఆరోగ్య సిబ్బంది, వలంటీర్లు ఈ నెల 15 నుంచి ఇంటింటికీ వెళ్లి ఆయా కుటుంబాల్లోని రోగులను పరిశీలించి, వివరాలను ప్రత్యేక యాప్‌లో నమోదు చేస్తారు. రోగులకు చికిత్స అవసరమైతే వెంటనే ఆస్పత్రులకు పంపిస్తారు. వైద్యాధికారులు, తహశీల్దార్లు, ఎంపీడీఓలు, పర్యవేక్షణలో ఈవైద్య శిబిరాలు నిర్వహిస్తారు. రోగులు ఈసేవలను సద్వినియోగం చేసుకోవాలని వైద్యులు కోరుతున్నారు.

సద్వినియోగం చేసుకోవాలి..



వివిధ రకాల రోగులను గుర్తించి మెరుగైన వైద్యం అందించడమే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ముఖ్య ఉద్దేశం. ఈ నెల 15 నుంచి ఇంటింటికీ వెళ్లి ఏఎన్ఎం, వలంటీర్లు సర్వే నిర్వహిస్తారు. 30 నుంచి ప్రతి మండలంలో వైఎస్సార్ విలేజ్ హెల్త్‌క్లినిక్‌లో మెగా హెల్త్ క్యాంపు ఉంటుంది. ప్రతి క్యాంపుల్లో ఇద్దరు మెడికల్ ఆఫీసర్లతో పాటు ఇద్దరు స్పెషలిస్టు వైద్యులు సేవలందిస్తారు. ప్రజలతా సద్వినియోగంచేసుకోవాలి.

శ్యాంసన్, వైద్యాధికారి, వేటపాలెం

ఇవీ లక్ష్యాలు..

- ఇంటింటికీ వెళ్లి ప్రజల ఆరోగ్య పరిస్థితిపై సర్వే చేయడం.
- వలంటీర్లు తమ క్లస్టర్ పరిధిలోని ఇళ్లకు వెళ్లి ఏఎన్ఎం సందర్శన షెడ్యూల్‌ను తెలియజేయాలి.
- ఏఎన్ఎంలు ఇంటింటికీ వెళ్లి వైద్య పరీక్షలు నిర్వహిస్తారు.
- ఆరోగ్య వివరాలను కేస్ షీట్‌లతో పాటు పరీక్ష ఫలితాలను వైద్యులకు అందుబాటులో ఉంచి తర్వాత ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తారు.
- అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం వైద్య నిపుణులకు, ఆస్పత్రులకు సిఫార్సు చేయడం.
- దీర్ఘకాలిక రోగులు, గర్భిణులు, పాలిచ్చే తల్లులు, పిల్లలు, మధుమేహం, గుండె, క్యాన్సర్ వంటి వివిధ రోగాలున్న వారిని గుర్తిస్తారు. ప్రత్యేక లక్ష్యంతో అన్నీ ఇళ్లనూ సర్వే చేస్తారు.

సంక్షేమంలో సరికొత్త అధ్యాయం

- గడప గడపలో నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్



సంక్షేమ పథకాల బుక్‌లెట్ అందిస్తున్న నియోజకవర్గ ఇన్‌చార్జి వెంకటేష్

చీరాల: ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి సంక్షేమంలో సరికొత్త అధ్యాయానికి నాందిపలికారని చీరాల నియోజకవర్గ ఇన్‌చార్జి కరణం వెంకటేష్ అన్నారు. మంగళవారం రాత్రి చీరాల పట్టణంలోని 7వ వార్డులోని శృంగారపేట సచివాలయ పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. వార్డులో ఉన్న భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహానికి, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వార్డు సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో ఇన్‌చార్జి కరణం వెంకటేష్ సమావేశం నిర్వహించి మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చూడాలన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలతో అర్హులైన ప్రతి ఒక్కరికి లబ్ధి చేకూరేలా పనిచేయాలన్నారు. అనంతరం వార్డులోని ప్రతి గడపకు వెళ్లి కుటుంబ సభ్యులను పలకరించి ప్రభుత్వం అన్నీవర్గాల వారికి అందిస్తున్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. వార్డులోని సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకుని తగు పరిష్కారం చేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. సంక్షేమ పథకాల ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించి బుక్‌లెట్ అందించారు. రానున్న ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ పార్టీకి అండగా నిలిచి మళ్లీ సీఎంగా వైఎస్ జగన్‌ను చూసేందుకు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వార్డు కౌన్సిలర్ యాతం జ్యోతిసునీల్, కార్పొరేషన్ డైరెక్టర్ గవిని శ్రీనివాస్, పార్టీ కార్యదర్శి బాబ్జి, ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, వార్డు కౌన్సిలర్లు మల్లెల లలిత, మించాల సాంబశివరావు, పి.సుబ్బయ్య, బత్తుల అనిల్, కంపా అరుణ్, గోలి జగదీష్, వార్డు నాయకులు యాతం మేరిబాబు, జోహానమ్మ, సంగీతరావు, సుబ్బారావు, ఇశ్రాయేల్, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.



అంబేడ్కర్‌కు నివాళులర్పిస్తున్న వెంకటేష్, నాయకులు

బడి ఈడు పిల్లలంతా బడిలోనే



సమావేశంలో మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి ప్రసాద్

జే.పంగులూరు: బడి ఈడు పిల్లలంతా బడిలోనే ఉండాలని ఆ విధంగా ఉపాధ్యాయులు, అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లా గృహ నిర్మాణ శాఖ పీడీ, మండల ప్రత్యేక అధికారి ప్రసాద్ అన్నారు. మంగళవారం పంగులూరులోని మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. 6 నుంచి 18 సంవత్సరాల వయసున్న పిల్లలను అందరినీ పాఠశాలలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. నూటికి నూరు శాతం పాఠశాలలో హాజరు ఉండాలని కోరారు. ఆ వయసు పిల్లలు ఎక్కడ ఉంటున్నారు, ఏ పాఠశాలలో ఉన్నారు. పాఠశాలకు వెళ్తున్నారా లేదా వారి ఆధార్ నెంబర్లతో సహా సేకరించాలని ప్రధానోపాధ్యాయులను కోరారు. కార్యక్రమంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని ప్రసాద్ కోరారు. ఎంపీడీవో రామాంజినేయులు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వెల్ఫేర్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు, హెచ్ఎంలు సర్వే సక్రమంగానే చేసి డ్రాపవుట్ లేకుండా చూడాలని కోరారు. కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి–2 జీ వీరాంజినేయులు, అన్ని పాఠశాలల హెచ్ఎంలు, ఎడ్యుకేషన్ వెల్ఫేర్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

శింగరకొండ దర్శిని



అద్దంకి: శోభకృతు నామ సంవత్సరం, దక్షిణాయణం, నిజ శ్రావణ మాసం, ఆరుద్ర నక్షత్రం, ఏకాదశి తిథి సందర్భంగా బుధవారం ప్రత్యేక పూజలు చేస్తారని దేవస్థాన ఏసీ సుభద్ర మంగళవారం తెలిపారు. ఉదయం బిందె తీర్థం. మధ్యాహ్నం 1.00 గంట నుంచి 1.30 గంట వరకు పంచ హారతుల పూజ నిర్వహిస్తారు. రాత్రి 7 గంటల నుంచి 7.45 గంటల వరకు జరిగే ప్రదోషకాలార్చన అనంతరం ఆలయం మూసివేస్తారు.

క్రీడాకారులకు గ్రామస్తుల అభినందనలు



పీఈటీని, విద్యార్థులను సన్మానిస్తున్న గ్రామ పెద్దలు

జే.పంగులూరు: మండల పరిధిలోని చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. రాష్ట్రస్థాయిలో చదువు పరంగా ఎలాంటి పోటీ పరీక్షలోనైనా చందలూరు విద్యార్థులకు స్థానం ఉండాల్సిందే. ప్రస్తుతం ఇప్పుడు చదువులోనేకాక క్రీడల్లో కూడా ప్రతిభ చాటుతున్నారు. రాష్ట్రస్థాయి యోగా పోటీల్లో మంచి ప్రతిభను కనపరిచి రెండో స్థానం సాధించి, జాతీయ యోగా పోటీలకు ఎంపికైన విద్యార్థులను, పీఈటీ ప్రతిమను హెచ్ఎం గిరిజ ఆధ్వర్యంలో మంగళవారం గ్రామపెద్దలు, ఉపాధ్యాయులు సన్మానించారు. పోటీలకు ఎంపికైన విద్యార్థి ఎస్ శృతిని అభినందించి, జాతీయ స్థాయిలో కూడా మంచి ప్రతిభను కనబరచాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు ఏ సుబ్బయ్య, పీ రామలింగస్వామి, బీ వీరనారాయణ, బీ దశరథ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ పారిశ్రామికరంగ అవార్డు అందుకున్న మౌలాలి



అవార్డు అందుకుంటున్న మౌలాలి

అద్దంకి: గ్రామీణ పారిశ్రామికవేత్తగా గుర్తింపు పొందిన పట్టణానికి చెందిన సయ్యద్ మౌలాలి సోమవారం నాగార్జున యూనివర్శిటీలో నిర్వహించిన వ్యవస్థాపక దినోత్సవంలో అవార్డును అందుకున్నారు. ఈఅవార్డు ఆయన రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి చేతుల మీదుగా అందుకున్నట్లు మంగళవారం తెలియజేశారు. గ్రామీణ పారిశ్రామిక రంగంలో విశేష కృషి చేసినందుకు మౌలాలికి ఈ అవార్డు దక్కింది.

నెలాఖరు నుంచి జగనన్న సురక్ష

యద్దనపూడి: ప్రతి ఇంటికీ ఆరోగ్యాన్ని అందించడమే లక్ష్యంగా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో కృష్ణకుమారి తెలిపారు. ఈనెల 30 నుంచి ప్రతి మండలంలోని విలేజ్ హెల్త్‌క్లినిక్‌ల పరిధిలో అందించే పలు రకాల వైద్యం గురించి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అందుతున్న సేవల గురించి వివరిస్తారని చెప్పారు.

సచివాలయాలతో సమస్యల పరిష్కారం



లబ్ధి వివరాల బుక్‌లెట్ అందిస్తున్న చైతన్య

- రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్ బాచిన కృష్ణచైతన్య



సచివాలయాన్ని ప్రారంభిస్తున్న శాప్‌నెట్ చైర్మన్ కృష్ణచైతన్య

సంతమాగులూరు (అద్దంకి): గ్రామాల్లోని సచివాలయాలతో అన్ని సమస్యలకు పరిష్కారం దొరుకుతోందని రాష్ట్ర శాప్‌నెట్ చైర్మన్, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి బాచిన కృష్ణచైతన్య అన్నారు. గడప గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా ఆయన మంగళవారం సంతమాగులూరు మండలంలోని సజ్జాపురం గ్రామంలో గపడ గడపకు మన ప్రభుత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. లబ్ధిదారులను ఆప్యాయంగా పలకరిస్తూ పథకాలు అందుతున్నాయో లేదో తెలుసుకుంటూ ముందుకు సాగారు. దీనిలో భాగంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన సచివాలయం, రైతు భరోసా కేంద్రాన్ని, విలేజ్ హెల్త్ క్లినిక్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ సచివాలయంలోనే ప్రజలకు అవసరమైన అన్ని సేవలు అందుతుండడంతో ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో మండల కేంద్రానికి వెళ్లి పడిగాపులు కాసినా పనులు అయ్యేవి కావని ప్రజలే చెప్తున్నారన్నారు. ప్రస్తుతం రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందుతున్నాయన్నారు. అదే విధంగా విలేజ్ హెల్త్ క్లీనిక్ ఏర్పాటుతో గ్రామంలో ఎవరికి ఏ విధమైన రుగ్మత కలిగినా ప్రాథమిక చికిత్సతోపాటు, ఇంటికే డాక్టర్ వచ్చి వైద్యం అందించే కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిందని గుర్తు చేశారు. ఇన్ని పథకాలు, సౌకర్యాలు ప్రజలకు అందిస్తుంటే టీడీపీ రాష్ట్ర ప్రభుత్వంపై బురద జల్లుతోందన్నారు. ఇప్పుడు ఆర్థిక నేరంలో చంద్రబాబు జైలుకెళ్లడంతో టీడీపీ మునిగిపోయే నావగా మారిందన్నారు. రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ఘన విజయం సాధించడం తథ్యమన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అడవి శ్రీనివాసరావు, స్థానిక నాయకులు, కార్యకర్తలు, మండల నాయకులు, వివిధ హోదాల్లో ఉన్న పార్టీ నాయకులు, వలంటీర్లు, సచివాయ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో అధిక ఆదాయం



కొత్తపాలెంలో అవగాహన కల్పిస్తున్న ప్రకృతి వ్యవసాయ ప్రతినిధులు



నాగులపాలెంలో కషాయాలు తయారు చేస్తున్న సిబ్బంది

చీరాల టౌన్: ప్రస్తుత జీవితంలో ఆహారానికి అత్యంత ప్రాధాన్యత ఉందని.. క్రిమి సంహారక మందులు వాడకుండా పండించిన పంటలకు మంచిగిరాకీ, అధిక ఆదాయం లభిస్తుందని చీరాల డివిజన్ ప్రకృతి వ్యవసాయ ఎంటీ. భారతీ అన్నారు. మంగళవారం మండలంలోని గవినివారిపాలెం పంచాయతీలోని కొత్తపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో పంటలు పండించడంపై మహిళా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ప్రకృతి వ్యవసాయశాఖ అధికారులు, సిబ్బంది గ్రామంలోని మహిళా రైతులు పండిస్తున్న ఆకుకూరలు, కూరగాయల పంటలను పరిశీలించి క్రిమిసంహారక మందులు లేకుండా కషాయాలైన జీవామృతం తయారీ వినియోగంపై పలు సూచనలు అందించారు. కార్యక్రమంలో ఆర్‌బీకే చైర్మన్ రమణారెడ్డి, ఎల్‌టీ నాగేశ్వరరావు, సీఆర్‌పీలు కవిత, స్వరూప, పద్మజ, శ్రీలత, శ్రావణి, మహిళా రైతులు పాల్గొన్నారు.

జీవామృతంతో ఉపయోగాలు..

పర్చూరు (చినగంజాం): రసాయన రహిత ప్రకృతి వ్యవసాయంలో జీవామృతం ప్రధాన పాత్ర వహిస్తుందని పర్చూరు ప్రకృతి వ్యసాయం యూనిట్ ఇన్‌చార్జ్ లలితమ్మ అన్నారు. మంగళవారం మండలంలోని నాగులపాలెం గ్రామంలో ప్రకృతి వ్యవసాయంలో కషాయాల తయారీపై వారు డ్వాక్రా మహిళా రైతులకు అవగాహన కల్పించారు. మొక్క పెరుగుదలకు, పోషణకు, భూమిలోని మొక్కకు మేలు చేసే సూక్ష్మజీవులను ఉత్తేజపరచి వాటి చర్యల ద్వారా మొక్కకు కావాల్సిన పోషకాలు అందిస్తాయని అన్నారు. జీవామృతం తయారీకి 200 లీ నీరు, 10 కేజీల దేశీయ ఆవుపేడ, 10 లీ దేశీయ ఆవు మూత్రం, 2 కేజీల పప్పుల పిండి, 2 కేజీల బెల్లం, గుప్పెడు పుట్టమన్నుతో తయారు చేయవచ్చన్నారు. కార్యక్రమంలో కషాయాల మోడల్ మేకర్ జీ పద్మజ, ఐసీఆర్‌పీలు బీ సోనియా, వీ సురేష్, రైతులు పాల్గొన్నారు.

పోషకాహారంతో వ్యాధి నిరోధక శక్తి



కోలలపూడిలో అవగాహన కల్పిస్తున్న ఐసీడీఎస్ సిబ్బంది



చినగంజాంలో చిన్నారుల బాగోగుల గురించి ఆరా తీస్తున్న ఎంపీడీఓ

మార్టూరు: నిత్య జీవితంలో మన పరిసరాల్లో దొరికే చిరు ధాన్యాలు, ఆకుకూరలు, పాలు, గుడ్లు, తృణ ధాన్యాలు ఆహారంగా తీసుకోవటం వలన వ్యాధి నిరోధక శక్తి పెరగటంతో పాటు ఆరోగ్యంగా ఉండవచ్చని ఐసీడీఎస్ ద్రోణాదుల సెక్టార్ సూపర్ వైజర్ కే పద్మ అన్నారు. పోషకాహార మాసోత్సవాల్లో భాగంగా కోలలపూడి అంగన్‌వాడీ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె గర్భిణీ, బాలింతలు, పిల్లల తల్లులకు తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలు కలిగిన ఆహారపు అలవాట్లు గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు స్వరూపరాణి, జీ శివ, రేష్మ, విజయలక్ష్మి, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

చినగంజాం: అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు పోషకాహారం తప్పనిసరిగా అందించాలని ఎంపీడీఓ కే స్వరూపరాణి అన్నారు. మంగళవారం మండల పరిషత్ సముదాయంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా సందర్శించారు. సొంత నిధులతో చిన్న కుర్చీలను తెప్పించి కేంద్రానికి అందజేశారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి సుబ్బారావు, మహిళా పోలీసు రజని, అంగన్‌వాడీ కార్యకర్త వెంకటేశ్వరమ్మ తదితరులు పాల్గొన్నారు.